జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761


epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com


ఆదివారం | 30-06-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 59 పేజీలు: 4 వెల : రూ.7


## ట్రాఫిక్ సీఐ గారు..
# పట్టించుకోండి సార్!

శ్రీకాకుళం నగరంలోని డే అండ్ నైట్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ పడింది. వాహనాలన్నీ జీబ్రా లైన్‌కు కొద్దిగా అటూఇటుగా నిలిచిపోయాయి. బాగానే ఉంది.. కానీ డే అండ్ నైట్ నుంచి విశాఖ వైపు వెళ్లేందుకు ఉన్న ఫ్రీ లెఫ్ట్ దారిలో కొందరు వాహనాలు నిలిపివేశారు. ఫ్రీ లెఫ్ట్ వద్ద ఉన్న షాపుల వద్ద కొందరు వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. డే అండ్ నైట్ జంక్షన్ వద్ద ఉన్న ట్రాఫిక్ పోలీసులు బిజీగా ఉన్నారేమో.. దీన్ని పట్టించుకోలేదు. ఇకనైనా ఇటువంటి జరగకుండా ట్రాఫిక్ సీఐ అవతారం సార్ పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

- (వార్త - శ్రీకాకుళం క్రైం)



ఫ్రీ లెఫ్ట్‌లో వాహనాలు నిలిపిన దృశ్యం

# అధికారుల్లో గుబులు!

* 'టోకెన్ అడ్వాన్స్‌ల పేరిట స్వాహా' 'వార్త కథనానికి విశేష స్పందన
* ఎమ్మెల్యే కూనతో పాటు ఉన్నతాధికారుల ఆరా
* బెంబేలెత్తిపోతున్న స్వాహాదారులు
* ఎలా బయటపడాలన్న దానిపై మల్లగుల్లాలు
* మా వద్ద ఇటువంటి అక్రమాలు జరిగాయంటూ 'వార్త' ప్రతినిధులకు ఫోన్లు
* ఒక్కొక్కటిగా బయటపడుతున్న అవినీతి అక్రమాలు

**ఆమదాలవలస, జూన్ 29 (వార్త):** 'టోకెన్ అడ్వాన్స్‌ల పేరిట స్వాహా' అనే శీర్షికన 'వార్త'లో వచ్చిన కథనానికి విశేష స్పందన వస్తోంది. ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతినిధుల వద్ద ఈ అంశంపై చర్చ సాగింది. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఇదే అంశంపై ఆరా తీస్తున్నారు. దీనిపై పూర్తి విచారణ చేయాలని అధికారులతో చెప్పినట్లు బోగట్ట. మంగళవారం మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో చాలా అవినీతి ఆరోపణలు ఉన్నాయని మున్సిపల్ అభివృద్ధిపై నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు గుండెల్లో గుబులు పెట్టిస్తుంది. గత పాలకవర్గంలో కౌన్సిల్ సభ్యులు లేకపోవడంతో అధికారులు ఇష్టానుసారముగా ఎవరికి తోచినట్లు దొంగ బిల్లులు సృష్టించి స్వాహా చేశారని ఆరోపణలు ఉన్నాయి. పురపాలక సంఘంలో కోవిడ్ టైంలో అధికారులు తమకు నచ్చిన రీతిలో బిల్లులు పెట్టి భారీ ఎత్తున మున్సిపాలిటీ నిధులు స్వాహా చేశారని ఆరోపణలు ఉన్నాయి. కోవిడ్ నియంత్రణ ముసుగులో సుమారు రూ. కోట్లాది రూపాయలు దోచుకున్నారని అప్పట్లో అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఏమైనా కోవిడ్ సమయం కాబట్టి అడిగే వారు ఎవరూ లేకపోవడంతో అధికారులు తమకు నచ్చిన రీతిలో బిల్లులు పెట్టి వాటాలతో వేసుకుని పంచుకున్నారని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుసార్లు ప్రజాప్రతినిధులకు విషయం తెలిసినప్పటికీ వారు ఉదాసీనతతో వ్యవహరించడం వల్లే ఈ అవినీతి పర్వం అధికారులు మొదలుపెట్టారని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు. అప్పటి కమిషనర్ తోపాటు అధికారులు పురపాలక సంఘాన్ని బ్రస్టు పట్టించారని ఆరోపణలు ఉన్నాయి. తాగు నీరు కోసం పంపు హౌస్ పేరిట నిధులు దోచుకున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ గత ఐదు సంవత్సరాలలో పాలకవర్గం లేకపోవడంతో అధికారులు ఆడింది ఆట పాడిందే పాటగా సాగిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా నూతన ఎమ్మెల్యే కూన రవికుమార్ ఈ ఐదేళ్ల పాలనలో నిధులు వినియోగంపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపిస్తే అవినీతి బండారం బయటపడే అవకాశం ఉంది.



టోకెన్ అడ్వాన్స్ పేరిట.. స్వాహా

* పోలింగ్ కేంద్రాలకు మెరుగులుదిద్ది నిధులు పక్కదారి * చేయని పనులకు చేసినట్లు చూపించి కాసులు కైంకర్యం * ఫ్యూయల్ బిల్లుల పేరిట అవినీతి * పనులు వేలల్లో.. బిల్లులు లక్షల్లో * ఇద్దరు అధికారులు దోచేశారన్న విమర్శలు * వారికి కొందరు మున్సిపల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది సాయం * ఈ అక్రమాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లేందుకు కొందరు యత్నాలు * కొత్త ప్రభుత్వం ఆరా తీస్తే వెలుగులోకి మరిన్ని నిజాలు

ఫ్యూయల్ బిల్లు పేరిట స్వాహా..


వేలల్లో పనులకు లక్షల్లో బిల్లులు..

# సరాకలో మంటలు


* టోలిన్ సాల్వెంట్ పొడర్ అన్‌లోడ్ చేస్తుండగా అగ్ని ప్రమాదం * దట్టమైన పొగతో పరుగులు తీసిన కార్మికులు * మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది * అప్రమత్తతతో తప్పిన ముప్పు



**రణస్థలం, జూన్ 29 (వార్త):** పారిశ్రామికవాడ పైడిభీమవరంలో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక సరాక పరిశ్రమలో ఉత్పత్తికి సంబంధించి 'ప్రొడక్షన్-బీ'లో టోలిన్ సాల్వెంట్ పొడర్ అన్‌లోడ్ చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దట్టమైన పొగతో క్షణాల్లో మంటలు వ్యాపించాయి. అక్కడ ఉన్న సిబ్బంది భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. కొంతమంది కార్మికులు



అప్రమత్తమై మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అక్కడ ఉన్న ప్లాస్టిక్ రేక్‌షెడ్లకు మంటలు వ్యాపించడంతో అవి దగ్ధమయ్యాయి. సిస్కో రక్షణ సిబ్బంది, రణస్థలం అగ్నిమాక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు కోటి రూపాయల వరకూ నష్టం వాటిల్లినట్లు అధికారుల అంచనా. కాగా.. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో యాజమాన్యంతోపాటు కార్మికులు ఊపిరిపీల్చుకున్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పరిశ్రమ వద్దకు చేరుకుని.. ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు, కార్మికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని యాజమాన్యానికి సూచించారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## 436వ రోజుకి చేరుకున్న శంకరన్న క్యాంటీన్


**శ్రీకాకుళం టౌన్, జూన్ 29 (వార్త):** ఎమ్మెల్యే గొండు శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ శనివారం నాటికి 436వ రోజుకు చేరుకుంది. నగరంలోని పేదలు ఆకలితో అలమటించకూడదన్న ఉద్దేశంతో గొండు శంకర్ తన సొంత ఖర్చుతో మొబైల్ అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. నగరంలోని ఏడురోడ్ల కూడలి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో పేదలు, అన్నార్తులకు ఉచిత భోజనం అందజేస్తూ వస్తున్నారు. ప్రభుత్వ అన్నా క్యాంటీన్ పునఃప్రారంభించేంత వరకు ఈ అన్నా క్యాంటీన్ కొనసాగుతుందని ఎమ్మెల్యే ఇటీవల తెలియజేశారు.

# శివునికి జలాభిషేకం

*** వర్షాలు సంవృద్ధిగా కురియాలని కోరుతూ పూజలు * శివ నామస్మరణతో మారు మోగిన శివాలయం**

**హిరమండలం, జూన్ 29(వార్త):** ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసిన పంటలు సంవృద్ధిగా పండాలని, వర్షాలు సకాలంలో కురవాలని శివాలయంలో ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు. శనివారం హిరమం డలం మేజర్ పంచాయతీ చిన్నకోరాడ ఉమారుద్ర కోటీశ్వర స్వామి ఆలయంలో పురోహితులు జోస్యుల గోవిందశర్మ ఆధ్వ ర్యంలో ఎంజిఆర్ యువసేన అధ్యక్షుడు పోతురాజు శ్రీధర్, గీతిక దంపతులతో రుద్రాభిషేకం తొలుతగా పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు అత్య ధిక సంఖ్యలో పాల్గొని శివలింగానికి జలాభిషేకం చేపట్టారు. శివలింగానికి 1001 బిందెలకు పైగా నీరు పోసి శివలింగాన్ని జలాభిషేకంలో ముంచెత్తారు.







### 1108 బిందెలతో ఘటాభిషేకం

**సంతబొమ్మాళి, జూన్ 29(వార్త):** వర్షాలు సక్రమంగా కురవాలని సంతబొమ్మాళి గ్రామస్తులు శనివారం శివునికి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ఉమా పాలేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు, ఆలయ పూజారులు మంత్రోచ్ఛరణలతో 1108 బిందెలు జలంతో శివునికి అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, రైతులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టీడీపీ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం

**గార, జూన్ 29 (వార్త):** తెలుగుదేశం ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు స్వాతి శంకర్ పిలుపునిచ్చారు. కొర్ని ఎంపీయూపీ పాఠ శాలలో శనివారం విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదన్న ఉద్దేశంతో పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, బ్యాగ్, షూస్తో కూడిన కిట్‌ను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాల ప్రతిష్టను పెంచాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యర్నాగుల వాసుదేవ రావు, విద్యా కమిటీ చైర్మన్ కొర్ను గోవిందరాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సూపర్‌వైజర్ గణేశ్వరరావుకు సన్మానం



**సంతబొమ్మాళి, జూన్ 29 (వార్త):** ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమేనని దండుగోపాలపురం వైద్యాధికారి డాక్టర్ సుధీర్ అన్నారు. దండుగోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపిహెచ్‌ఎస్ సూపర్వైజర్ గా పని చేసిన దీర్ఘాసి గణేశ్వరరావు 62 ఏళ్లు నిండిన తర్వాత పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ చేసిన గణేశ్వరరావుకు సన్మాన కార్యక్రమం దండు గోపాలపురం పిహెచ్సిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సుధీర్, సిబ్బంది శాలువాతో కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సంద ర్భంగా వైద్యాధికారి డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ గణేశ్వరరావు సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తూ అందరి ఆదరాభిమానాలు పొందారన్నారు. ఈ కార్యక్ర మంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఎంఆర్ కే దాస్, యుడిసి దాసు, ఫార్మసిస్ట్ సుబ్ర హ్మణ్యం, ఈవో సత్యనారాయణ, డిపిఓ గణేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా అధికారులను కలిసిన
## ఓల్డ్ స్టుడెంట్ అసోసియేషన్

**మందస, జూన్ 29 (వార్త):** శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు భాగం పునఃనిర్మాణానికి చర్యలు చురుకుగా సాగుతున్నాయి. రాజుల కాలంలో నిర్మించిన ప్రధాన ద్వారం భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. యధాతథంగా నిర్మించడానికి జడ్పీ హైస్కూలు ఓల్డ్ స్టుడెంట్స్ అసోసియేషన్ నిర్ణయించుకుంది. దీనిలో భాగంగానే దాతల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. అధికారిక అనుమతుల కోసం జిల్లా ఉన్నతాధికారులకు వినతులు అందించారు. సీఈఓ డి.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఈఓ ఆర్.వెంకట రామన్, డీఈఓ కె.వెంకటేశ్వరరావు కలసి పునః నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. దీంతో వారంతా సానుకూలంగా స్పందించినట్టు అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. జిల్లా అధికారులకు కలసిన వారిలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రుంకు అప్పారావు, ప్రొఫెసర్ పట్నాల మోహనరావు ఆచారి, పి.అప్పలకొండ, హెచ్‌ఎం జె.రవికుమార్, శిస్టు సోమనాథ్ ఉన్నారు.





## ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి

**హిరమండలం, జూలై 29 (వార్త):** మారుతున్న ప్రపంచీకరణలో మానవ జీవన మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, మానవుల ఆరోగ్యాలు ప్రమాదకర స్థితిలో ఉందని, కనుమరుగవుతున్న ప్రకృతి వ్యవసాయాన్ని పునరుద్ధరించాల్సిన పరిస్థితులు నెలకున్నాయని మండల ఉపాధ్యక్షుడు సవర వైకుంఠరావు అన్నారు. శనివారం మండలంలో బండిగూడ గిరిజన గ్రామంలో యక్షి స్వచ్ఛంద సేవా సంస్థ, ఆహార సార్వభౌమాధికార వేదిక ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం, మహి ళల చట్టాలపై ఆదివాసి యువతకు, కొండపోడు వ్యవసాయ రైతులకు రెండు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడడం మంచిదికాదన్నారు. కార్యక్రమంలో మర్రిగూడ సర్పంచ్ ఊయక సురేష్, సంఘ సభ్యులు సవర సుజాత, కురంగి ప్రభావతి, అడ్డాకుల మనీషా, నిమ్మక అఖిల, సవర సౌందర్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల ర్యాలీ



**సంతబొమ్మాళి, జూన్ 29 (వార్త):** దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బాలల చదువు భవితకు వెలుగు అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు కోత చైతన్య మాట్లాడుతూ బడిఈడు గల ప్రతీ పిల్లవాడు తప్పకుండా బడిలో చేర్పించడానికి, శత శాతం నమోదు సాధించడానికి మనందరమూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, రోజా, క్రిష్ణవేణి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలపై అవగాహన అవసరం

### ఎస్పీ జీఆర్ రాధిక

**శ్రీకాకుళం క్రైం, జూన్ 29 (వార్త):** కొత్త చట్టం జులై ఒకటో తేదీ నుండి అమల్లోకి రానున్న నేపథ్యంలో వీటిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక పోలీస్ అధికా రులకు సూచించారు. శనివారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ అధికా రులకు నూతన చట్టాలపై విశాఖపట్నం సిటీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ ఎం.శైలజా అవగాహన కల్పించారు. జూలై 1వ తేది నుండి కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం చట్టాలపై పోలీస్ అధికారులకు పూర్తి అవగాహనా కల్పించి, కొత్త, పాత చట్టాలలో మార్పులు, చేర్పులను క్షుణ్ణం గా వివరించి వారికున్న సందేహాలను నివృత్తి చేవారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవ గాహన పెంచుకొని బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదు లను స్వీకరించి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలన్నారు. అరెస్ట్, వాంగ్మూలం నమోదు, దర్యాప్తులో పాటించవలసిన జాగ్రత్తలు, చార్జిషీట్ ఎలా తయారు చేయాలి, కేసుల ట్రయల్ సమయంలో దర్యాప్తు అధికారులు శిక్షల శాతం పెరిగే విధంగా వ్యవహరించవలసిన తీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలు తదితర అంశాల గురించి వివరించారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కొరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## డయేరియాపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**శ్రీకాకుళం టౌన్, జూన్ 29 (వార్త):** జూలై ఒకటో తారీకు నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహించను న్నామని వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి శనివారం ఒక ప్రకటనలో తెలిపానెరు. క్షేత్రస్థాయిలో ఈ క్యాంపెయిన్‌లో భాగంగా ప్రతి గ్రామంలో ఏఎన్ఎం, హెల్త్ అధికారి, ఆశ వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఐదేళ్ల వయస్సు ఉన్నవారికి బలవర్ధకమైన ఆహారాన్ని అందించే సేవలను వివరిస్తారని ఆమె చెప్పారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం




## ఎన్నికల మెటీరియల్‌ను తరలించండి

**ఆమదాలవలస, జూన్ 29(వార్త):** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎలక్షన్ మెటీరియల్‌ను ఉంచారు. దీనివల్ల విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల స్ట్రాంగ్ రూములు వాడుకోవడానికి కాలేజీలో మెటీరియల్ ఉంచారు. ఎన్నికలు అయిపోయి 50 రోజులు గడచినా వాటిని తరలించలేదు. దీన్ని తరలించాలని తహశీల్దార్ దృష్టికి సైతం తీసుకువెళ్లారు. అయినప్పటికీ ఆ మెటీరియల్ ఇంకా అక్కడే ఉండడంతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు.



## పాఠశాలకు విద్యార్థుల వితరణ

**మందస, జూన్ 29 (వార్త):** మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2022-23 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదివి ఆ ఏడాది నిర్వహించిన యన్.యం. యం. యస్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. స్కాలర్షిప్‌కి ఎంపికైన పైల కీర్తన, తెప్ప వెన్నెల, పైల హారిక లు తమ ఉదారతను చాటుకున్నారు. వీరికి గత ఏప్రిల్ 2024లో మొదటి విడత స్కాలర్షిప్ అమౌంట్ చెరో 12,000 చొప్పున జమకాబడిన తరుణంలో అమౌంట్ నుంచి చెరో 2000 చొప్పున మొత్తంగా 6000ని పాఠశాల అభివృద్ధికి ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు యస్.గణేశ్వరరావుకు పాఠశాల సిబ్బంది సముక్షంలో అందజేశారు. వీరు ప్రస్తుతం ఇదే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నారు. ఆ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ప్రోద్బలంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఆ విద్యార్థులు వారి తల్లిదండ్రులకి ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గవ్వ. భీమారావు, యం.లక్ష్మణరావు, యస్.కిరణ్ కుమార్, యస్.అబ్రహం, పి.రాంబాబు, యం. చిత్రసేను, యం.దామోదరం, జి.గోపాలకృష్ణ, బి. రమేష్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎంఎల్ఏ శిరీషా పరామర్శ



**మందస, జూన్29 (వార్త):** మందస మండలంలోని ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పలాస ఎంఎస్ఏ గౌతు శిరీషా శనివారం పరామర్శించారు. పొత్తంగిలో కోన జగన్నాథం, సిరిపురంలో కంసు దమయంతి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. బహడపల్లికి చెందిన సాలీన జగన్నాయకులు అనారోగ్యంతో బాధ పడుతుండడంతో ఆయనను కూడా పరామర్శించారు. ఆమె వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు జీకే నాయుడు, బావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, ముడిమించి నవీన్ కుమార్ ఉన్నారు.

## పలువురికి స్వాతీశంకర్ పరామర్శ



**గార, జూన్ 29 (వార్త):** కొర్ని గ్రామానికి చెందిన మల్ల విజయలక్ష్మి, శమల్ల గోపితో పాటు ముద్దపు బాబూరావు కుటుంబీకులను ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు స్వాతి శంకర్ పరామర్శించారు. ఆమె వెంట టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తగా.. జెడ్పీటీసి

**హిరమండలం, జూన్ 29(వార్త):** అంగన్‌వాడీ కేంద్రాలు పౌష్టికాహార కేంద్రాలని వాటిని సద్వినియోగించుకోవాలని జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు అన్నారు. శనివారం శుభలాయ్ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులతో ఆటపాటలతో కొంత సేపు అంగన్‌వాడీ కార్యకర్తగా మారారు. పిల్లలకు ఆటపాటలతోనే విద్య అందజేయవచ్చని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని, ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేయాలని ఆయన కార్యకర్తకు సూచించారు.



# రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేపట్టాలి

### అభివృద్ధి ఫలాలు అందరికీ చేరువయ్యేలా చూడాలి - మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే శిరీష

**పలాస, జూన్ 29 (వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో కచ్చితంగా అభివృద్ధి పనులు చేపట్టాలని, వాటి ఫలాలు అందరికీ చేరువయ్యేలా ఎమ్మెల్యే గౌత శిరీష కోరారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. తాగునీటి సమస్యపై సభ్యుల ప్రశ్నలపరంపరకు నీళ్లు నమిలిన అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. అధికార, ప్రతిపక్ష పార్టీలనే తేడా లేకుండా మున్సిపాలిటీలో అన్ని వార్డులకు ప్రాధాన్యమిచ్చి అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఆమె కోరారు. పలాస-కాశీబుగ్గ మున్సిపల్ ఛైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ఎమ్మెల్యే శిరీష హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా తాగునీటి సమస్య వేదిస్తోందని, గత పాలకులు ఆఫ్ షోర్ రిజర్వాయర్ ఏర్పాటు చేస్తే అక్కడ్నుంచి మున్సిపాలిటీకి తాగునీటిని తీసుకురావచ్చని అందుకు ప్రణాళికలు చేశారని తెలిపారు. అయితే గత పాలకులు ఆఫ్‌షోర్ నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు సమకూర్చామని ప్రగల్భాలు పలికారే తప్ప, ఒక్క రూపాయి కూడా విధిల్చింది లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల కలెక్టర్‌తో సమావేశమైన సందర్భంలో ఈ విషయం స్పష్టమైనట్టు తెలిపారు. అప్‌షోర్ నిర్మాణానికి ఇంకా మూడేళ్ల సమయం పడుతుందని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటినందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో వచ్చిన అంశాలు 23 ఉండగా, అజెండాలో 16, టేబుల్ అజెండాలో ఏడు అంశాలను పొందుపరిచారు. అయితే గత సమావేశాలకు భిన్నంగా ఈ సమావేశం కొనసాగడం గమనార్హం.



అధికార ప్రతిపక్షం అనే తేడా లేకుండా తాగునీటి సమస్యపై సభ్యులంతా ముక్తకంఠంతో గొంతెత్తారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో తన వార్డులో మాజీ మంత్రి అప్పలరాజు తాగునీటి బోరును ఏర్పాటు చేసి, ఎన్నికల్లో లబ్ధిపొందాలనుకున్నారని, దాన్ని అడ్డుకుంటే తన సొంత నిధులతో తాగునీరు అందిస్తానని ఆయన ప్రకటించినట్లు గుర్తు చేశారు. ఆ సమయంలో తాగునీరు అందిస్తున్నామని మున్సిపల్ అధికారులు రూ.15 లక్షలు ఆమోదానికి కౌన్సిల్లో పెట్టడాన్ని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై అధికారులు స్పష్టతనివ్వకుండా పత్రికల్లో వచ్చిన అంశాలకు సంబంధం లేదని చెప్పారు. దీంతో సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ తీర్మానం నెంబర్ 847లో అప్పటి ఎమ్మెల్యే సొంత నిధులు ఇస్తున్నట్టు, కౌన్సిల్లో పెట్టినట్టు గుర్తు చేశారు. తన వార్డుకి ఒక్క ట్యాంకర్ కూడా రాలేదని, డోనర్ లిస్టును అందజేయాలని కోరారు. అలాగే పారిశుధ్యం అంశానికి సంబంధించి కౌన్సిలర్ ఆశారాణి మాట్లాడుతూ తమ వార్డులో పారిశుధ్యం అభివృద్ధి కానరావడంలేదని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. తక్కువ జనాభా ఉండడంతో పారిశుధ్య పనులు పూర్తిస్థాయిలో చేపట్టడం లేదని డి. కనకరాజు సమాధానం ఇవ్వడంతో ఆమె పెదవివిరిచారు. ఏడు నెలలుగా నిర్వహించే ప్రతి కౌన్సిల్ సమావేశంలో ఇదే విషయాన్ని ప్రస్తావిస్తున్నా చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక వీధి దీపాల నిర్వహణకు సంబంధించి కౌన్సిలర్లు పాపలు ప్రసాద్ రెడ్డి, జోగ త్రివేణి, ఆశారాణిలు మాట్లాడుతూ ఒక్క లైట్ కూడా వెలగడం లేదన్నారు. దీనిపై ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ కౌన్సిల్ ఏర్పడిన సమయంలో వైసీపీ ప్రభుత్వమే అధికారంలో ఉందని, అప్పటి మంత్రి నిత్యం అభివృద్ధి మంత్రమే జపించారు కాని పనులు చేయలేదన్నారు. ప్రస్తుత సమావేశంలో ప్రతిపక్ష సభ్యులతో పాటు స్వపక్ష సభ్యులు కూడా ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోయాయని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. తాను మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, సమస్యల పరిష్కారానికి మున్సిపల్ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆమె స్పష్టం చేశారు.

## అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూ ఆక్రమణలు

### టీడీపీ నేతల ఆరోపణ



**పలాస, జూన్29 (వార్త):** అధికారాన్ని అడ్డు పెట్టుకొని కోట్లాది రూపాయల సర్కార్ భూములను తమ అనుచరులకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కట్టబెట్టారని తెలుగుదేశం పార్టీ నేతలు ఆరోపించారు. ఈ మేరకు వారు ఆ భూములను శనివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ మంత్రి అప్పలరాజు మైకా లభిస్తే దాన్ని అబద్ధమని చెప్పేందుకు తప్పుడు ప్రచారం చేయడం ఆయనకే చెల్లిందని ఆరోపించారు. ఆక్రమణలులో భాగంగా ఎర్రచెరువు వరద కాలువ కబ్జా చేశారని, అలాగే నియోజకవర్గంలో ఆక్రమించిన ప్రభుత్వ భూములపై టీడీపీ నాయకులు వెలికితీయాలని పిలుపునిచ్చారు. ఎర్రచెరువు వద్ద రూ.1.5 కోట్ల విలువైన భూమి స్వాహా చేశారన్నారు. వీటిపై ఆర్డీవో దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మాజీ మంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యలు దృష్ట్యా టీడీపీ నాయకులు స్పందించారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా చోటుచేసుకున్న భూఆక్రమణలను వారు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల మాజీ మంత్రి అప్పలరాజు తనతోపాటు తన అనుచరులు సుద్దపూసలమని చెప్పుకొచ్చారని, మరి ఈ ఆక్రమణలపై ఆయన ఏమంటారో చెప్పాలని ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని సర్వే నెంబర్ 29లో రూ.1.5 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమయ్యిందని మండిపడ్డారు. తనతోపాటు తన అనుచరులు ఒక్క ఇంచీ ఆక్రమణ చేసినట్టు చూపిస్తే జేసీబీలతో తొలగిస్తామని ప్రకటించిన మాజీ మంత్రి జాడే కరువయ్యిందని ఎద్దేవా చేశారు. 5200 చదరపు అడుగు విస్తీర్ణంలో సాగుబట్టిని దురాక్రమణ చేసి, మాజీ మంత్రి అనుచరులు పక్కా నిర్మాణాలు చేపడుతున్నారని, మాజీ మంత్రి ప్రకటన మేరకు జేసీబీ పట్టుకుని రావాలని కోరారు. ఆయన రాకపోవడంతో ఈ అంశమై ఆర్డీవో దృష్టికి తీసుకెళ్తామన్నారు. నియోజకవర్గంలోని భూకబ్జాలను పరిశీలించి, అధికారుల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కార్యదర్శి సప్ప నవీన్ కుమార్, పైల చక్రధరరావు, జోగ మల్లేష్, డొక్కరి శంకర్, కెల్లి ఆనంద్, పిట్ట రవి, జగదీష్ పండా, ధనరాజు, తదితరులు పాల్గొన్నారు.




## రైతు రాజుగా ఎదగాలి

### ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

**వీరఘట్టం, జూన్29 (వార్త):** రైతు రాజుగా ఎదగాలని, అదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. మండలంలోని కత్తుల కవిటీ ఆర్బీకే కేంద్రంలో రైతులకు శనివారం ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు, పనిముట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఏ విధమైన కొరత లేకుండా చూడాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా వ్యవసాయం పైనే ఆధారపడి ఉంటారని వారికి అనుకూలంగా మసలుకొని, అండగా ఉండాలన్నారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అసౌకర్యం కల్పిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. రైతులకు వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారికి కావలసిన సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఏడీఏ కె.రత్నకుమారి మాట్లాడుతూ మండలంలో 240 మెట్రిక్ టన్నుల యూరియా, 80 మెట్రిక్ టన్నుల డీఏపీ అందుబాటులో ఉందని చెప్పారు. అలాగే మరో 200 మెట్రిక్ టన్నుల యూరియా డీఏపీలకు ఇండెంట్ పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ ఛైర్మన్ నిమ్మక పాండురంగ, వీరఘట్టం టీడీపీ మండల అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, మండల వ్యవసాయ శాఖాధికారి జక్కు సౌజన్య, ఏఈవో బి.కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి యోగా అవసరం

### ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం టౌన్, జూన్ 29 (వార్త):** ప్రతి మనిషికి యోగా అవసరమని, పిల్లలు, చదువుకునే విద్యార్థులకు అందుకు కొంత సమయాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక పీఎన్ కాలనీలో ఉన్న పార్కులో యోగా సెంటర్ నిర్వాహకులు నాగలక్ష్మి రాసిన యోగా పుస్తకాన్ని ఆయన శనివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యానికి యోగా అవసరమని అందుకు ప్రతి ఒక్కరూ తమ సమయాన్ని వినియోగించాలని సూచించారు. యోగాతో కొన్ని వ్యాధులను నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## జగన్ వ్యాఖ్యలు అర్ధరహితం..
### మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ

**శ్రీకాకుళం, జూన్ 29 (వార్త):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు అర్ధహితంగా ఉన్నాయని మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ అన్నారు. జగన్మోహన్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల ఫలితాలు చూసి, అన్నిటినీ వదిలి హిమాలయాలకు వెళ్ళిపోదామనిపించిందని, వైసీపీ నేతలతో చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. అయితే 40 శాతం వైసీపీకి ఓట్లు వచ్చాయని దీంతో తాను ఆగిపోయానని వ్యాఖ్యానించడం పరిణితి లేని ఆలోచనలకు సంకేతంగా ఉందని ఆయన శనివారం ప్రకటించిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



## డయేరియాపై అవగాహన

**ఇచ్ఛాపురం, జూన్29 (వార్త):** మున్సిపాలిటీ పరిధిలో గల 21వ వార్డులో ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం ఇంటింటికి వెళ్లి 21వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ళ జయదేవ్ అవగాహన కల్పించారు. ఇటీవలి వర్షాలు కురుస్తుండడంతో వ్యాధుల ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉచితంగా మందులు సరఫరా చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కార్యదర్శి బొడ్డేపల్లి ప్రియాంక, ఏఎన్ఎం శాంతకుమారి, ఆశా వర్కర్లు సరోజ, రామలక్ష్మి, ఇందిరా, అంగన్వాడీ కార్యకర్తలు జయ, ఉమా పాల్గొన్నారు.

## పురుషోత్తపురం మోడల్ స్కూల్‌లో స్టూడెంట్ కిట్ల పంపిణీ



**ఇచ్ఛాపురం, జూన్29(వార్త):** మున్సిపాలిటీ పరిధి పురుషోత్తం ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు శనివారం కిట్లను పంపిణీ చేశారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్, మూడో వార్డు కౌన్సిలర్ పత్రి తవిటయ్య, రెండో వార్డు కౌన్సిలర్ ప్రతినిధి చాట్ల తిరుపతి, రెండో వార్డు తెలుగుదేశం ప్రతినిధి గాలి పాపారావు విద్యార్థులకు స్టూడెంట్లు పంపిణీ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులంతా ఉత్తమ విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

## వైభవంగా బొడ్డకాలి వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం



**ఇచ్ఛాపురం, జూన్ 29 (వార్త):** మండలం హరిపురం పంచాయతీ బొడ్డకాలి గ్రామంలో గల కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ 21వ వార్షికోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ బాబు పాల్గొనగా ఆయన్ను ఘనంగా సన్మానించారు. ధ్వజారోహణ, శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి మూర్తులకు పంచామృతాభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం వైభవంగా కళ్యాణం చేపట్టారు. అలాగే సాయంత్రం తిరువీధి, పవళింపుసేవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం, భజన తదితర సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## పింఛన్ల పంపిణీలో టీడీపీ నేతలు భాగస్వామ్యం కావాలి

**నరసన్నపేట, జూన్ 29 (వార్త):** పింఛన్ల పంపిణీలో భాగంగా ఆయా ప్రాంతాల టీడీపీ నేతలు, ఉద్యోగులతో భాగస్వామ్యం కావాలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. లబ్ధిదారుల వద్దకు వెళ్లి పెంచిన పెన్షన్ విధానాన్ని తెలియజేయాలన్నారు. ఓ పండగలా పింఛన్ల పంపిణీ కొనసాగించాలని స్పష్టం చేశారు.

# పారిశుధ్య పనులు విస్మరిస్తే చర్యలు
### అధికారులకు డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్ హెచ్చరిక




**జలుమూరు, జూన్ 29 (వార్త):** ప్రభుత్వం ఆదేశించిన విధంగా గ్రామస్థాయిలో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ పెద్దింటి కిరణ్‌కుమార్ తెలిపారు. వీటిని విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానికంగా శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సారవకోట మండలం అలుదు గ్రామ పంచాయతీ పరిధిలో షెడ్యూల్డ్ కులాల కాలనీ ఆవరణ ప్రధాన రహదారిపై ఆరుబయట మల,మూత్ర విసర్జన నిర్మూలించాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని అందుకు పారిశుధ్య కార్మికులు విధి నిర్వహణలో నిబద్ధత పాటించాలని సూచించారు. పారిశుధ్యానికి ప్రభుత్వం ఎంత కృషి చేస్తున్నా, ప్రజలు సహకారం లేనిది అది సాధ్యపడదన్నారు. అందుకు అధికారులు కూడా ఏమి చేయలేని పరిస్థితి నెలకొంటుందని చెప్పారు. పారిశుధ్య అభివృద్ధికి వెలుగు సిబ్బందితోపాటు ఇతర సిబ్బంది కూడా ప్రజలతో మమేకమై పారిశుధ్య మెరుగుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు ఎంపీడీవో రాంబాబు, యూవోపీఆర్డీ రేణుక, ఎనర్జీ ఎస్ వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీముఖలింగంలో డ్రైనేజీ లో పూడిక తీసివేత

దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగం గ్రామంలో రెండురోజులుగా పారిశుధ్య పనులు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో వీటిని పట్టించుకోపోయినా, కూటమి ప్రభుత్వం రాగనే పనులు చేపట్టడంతో గ్రామప్రజలు సర్పంచ్ టి.సతీష్‌కుమార్, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి అభినందనలు తెలియజేస్తున్నారు. వర్షకాలంలో విషజ్వరాలతో పాటు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, నిత్యం పారిశుధ్య పనులు చేపడితే వాటికి దూరంగా ఉండవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## శ్రీముఖలింగానికి కొత్త బస్సు సర్వీసు

**జలుమూరు, జూన్29 (వార్త):** శ్రీముఖలింగం నుంచి సరుబుజ్జిలి మీదుగా ఆముదాలవలస మీదుగా శ్రీకాకుళం వెళ్లే కొత్త బస్సు సర్వీసును శనివారం ప్రారంభించారు. శ్రీముఖలింగేశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఈ సర్వీసు అనుకూలంగా ఉంటుందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చెరువులు అభివృద్ధి చేయండి



**ఇచ్ఛాపురం, జూన్29 (వార్త):** మున్సిపాలిటీ పరిధిలో సయ్యద్‌ఖాన్ చెరువు, ఎర్ర చెరువును అభివృద్ధి చేసి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ద్వారా నీటి కొరత ను అధోగమించవచ్చని జేసీఐ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబుకు శనివారం వినతిపత్రం అందజేశారు. అలాగే విశాఖపట్నం వెళ్లేందుకు సాయంత్రం వేళల్లో ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్‌బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖరావు, పవన్‌కుమార్, ప్రేమ్‌సాయి, వెచ్చ సంతోష్, కాళ్ళ జయదేవ్, రాము, డిల్లేష్, రాజ్‌కుమార్, నవీన్ కుమార్, శ్రవణ్‌కుమార్, స్వరూప్‌కుమార్ పాల్గొన్నారు.

## ఏఎస్ఐ కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

**శ్రీకాకుళం, జూన్ 29 (వార్త):** రూరల్ మండలం పెదపాడు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నక్క వెంకటరమణ (ఏఎస్ఐ) కుటుంబాన్ని ఎంపీపీ గొండు జగన్నాథరావు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లా సెర్ప్ డీఆర్డీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ల నూతన కార్యవర్గం

**వజ్రపుకొత్తూరు, జూన్29 (వార్త):** శ్రీకాకుళం జిల్లా సెర్ప్ డీఆర్డీఏ 13వ యూనియన్ సంక్షేమ సంఘం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్స్ (ఏపీఎంఎస్) నూతన కార్యవర్గం ఎంపిక కార్యక్రమాన్ని శనివారం డీఆర్డీఏ జిల్లా సమాఖ్య కార్యాలయం తారక రామ కాంప్లెక్స్ ఆవరణలో 30 మండలాలు, హెచ్‌యూ ఏపీఎంఎస్ సమక్షంలో నిర్వహించారు. ప్రెసిడెంట్‌గా సనపల ప్రసాదరావు, వైస్ ప్రెసిడెంట్‌గా గొడబ ప్రసాదరావు, సెక్రటరీగా కమలకుమారి పాండ్య జాయింట్ సెక్రటరీగా జి.రాజారావు, కోశాధికారిగా కె.గోవిందరావు ఎన్నికయ్యారు. వీరికి జిల్లా యూనియన్ 13 ఎంప్లాయిస్ యూనియన్ హర్షం వ్యక్తం చేసింది.



# మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ

**జలుమూరు, జూన్ 29 (వార్త):** సైరిగాం మాజీ సర్పంచ్ ప్రతినిధి ముద్దాడ శ్రీనివాసరావుకు మోకాలు శస్త్ర చికిత్స చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శనివారం పరామర్శించి క్షేమసమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జలుమూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బగ్గు గోవిందరావు, వంశధార డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ చైర్మన్ కింజరాపు సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జ్ బోడాల బాలకృష్ణ, అల్లాడ మాజీ సర్పంచ్ సనపల నారాయణరావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





## జనసేన జిల్లా అధ్యక్షునికి ఘన సత్కారం

**వీరఘట్టం, జూన్ 29 (వార్త):** పార్వతీపురం మన్యం జిల్లా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్‌కు ఆ పార్టీ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసిని ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో జనసేన పార్టీని ఎంతో బలోపేతం చేశారని, అలాగే పాలకొండ నియోజకవర్గంలో ఆ పార్టీ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణను అఖండ విజయం సాధించేలా ప్రత్యేక కార్యాచరణ, ప్రణాళికతో ముందుకు తీసుకెళ్లి కార్యకర్తలకు పూర్తి భరోసాతో ఉత్సాహం నింపి పనిచేసేలా సహకరించారని నేతలు కొనియాడారు. భవిష్యత్తులో జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని బూతు స్థాయి నుండే పార్టీని మరింత బలోపేతం చేయాలని వారు ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నిమ్మల నిబ్రం, జిల్లా కార్యదర్శి బీపీ నాయుడు కలిసి ఎన్‌డీఏ కూటమి ఉమ్మడి జిల్లాలో అన్ని స్థానాల్లో గెలుపునకు కృషిచేసిన చంద్రమోహన్‌ను సాలువాతో సత్కరించి, మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జనసేన జాని, జనసేన మండల అధ్యక్షుడు మత్స పుండరీకం, కర్ణేన సాయిపవన్, ఉదయాన చరణ్, పండు, మాచర్ల చందు, అనిల్, సీతంపేట మండలం నాయకులు రాజేష్, సింహాద్రి పాల్గొన్నారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి
### ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

**వీరఘట్టం, జూన్ 29 (వార్త):** విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. వీరఘట్టం మండల రెవెన్యూ కార్యాలయంలో వీఆర్ఏ (ఆఫీస్ సబార్డినేట్)గా పని చేసిన కొప్పర దుర్గారావు శనివారం ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మానసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసిన ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని, తమ సర్వీసులో చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా దుర్గారావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ, తహశీల్దార్ కె.జయప్రకాష్, డీటీ చందక సత్యనారాయణ, ఆర్ఐ లక్ష్మంనాయుడు, సీనియర్ అసిస్టెంట్ గేదెల కృష్ణారావు, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఎంపీ రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం జిల్లాకు రాక



**శ్రీకాకుళం, జూన్29 (వార్త):** ఢిల్లీ నుంచి విశాఖ విమానాశ్రయానికి కేంద్ర మంత్రి, శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం ఎంపీ రామ్మోహన్ నాయుడు శనివారం చేరుకున్నారు. ఆయన్ను టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం విశాఖ విమానాశ్రయం నుంచి మంత్రి రహదారి మార్గంలో శ్రీకాకుళం జిల్లాలోని తన స్వగ్రామం చేరుకు న్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలను కలవడానికి, వారి సమస్యలను తెలుసుకోవడానికి జిల్లాకు వస్తున్నట్టు తెలిసింది

## కాలువ పనులు ప్రారంభం

**వజ్రపుకొత్తూరు, జూన్ 29 (వార్త):** మండల రైతులకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు యుద్ధ ప్రాతిపదికన సాగునీరందించనున్నారు. అందుకు లింగాలపాడు వద్ద 60ఆర్ జంగెల్ క్లియరెన్స్ పనులకు ఎమ్మెల్యే గౌతు శిరీష శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు రైతులు, గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413